
మహిషాసురమర్ధినిగా రాజరాజేశ్వరీమాత


అన్నపూర్ణాదేవి


పోచమ్మ ఆలయంలో..


మధురానగర్‌లో..


రాయదుర్గం శ్యామ్‌లెట్ వీధిలో..


శివసాయి క్షేత్రంలో మహా చండీయాగం


జీహెచ్ఎంసీ క్వార్టర్స్‌లో..

గోపన్నపల్లి జర్నలిస్ట్ కాలనీలో ముగిసిన ఉత్సవాలు

గచ్చిబౌలి: గోపన్నపల్లి జర్నలిస్ట్ కాలనీలో మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. విజయదుర్గ అవతారంలో ఉన్న అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చండి హోమం నిర్వహించారు. ఈ హోమానికి వందలాది మంది భక్తులతో పాటు వెనుకబడిన కమిషన్ అధ్యక్షుడు జి. నిరంజన్, ఎం. బి. సి అధ్యక్షుడు జె. జయపాల్, బి. సి. కమిషన్ సభ్యుడు రాపోలు జయ్ ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఉత్సవ నిర్వాహకులు ఉమాకైలాష్, శిరీష రెడ్డి, పద్మ రెడ్డిలను కాలనీ వాసులు అభినందించారు.

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

దసరా వేడుకల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలు, అమ్మ వారి మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన, పారాయణం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

– శేరిలింగంపల్లిజోన్‌బృందం


కొండాపూర్ కొత్తగూడలో.. పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, ఆలయ నిర్వాహకులు, భక్తులు


రాయదుర్గంలో..


బాపునగర్‌లో..


కొండాపూర్, కొత్తగూడలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

పారిశుద్ధ్య కార్మికులకు కానుకలు అందజేత


సిబ్బందికి కానుకలను అందిస్తున్న వాకర్స్‌గ్రూప్ సభ్యులు

రాయదుర్గం: మల్కంచెరువు పార్కు పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది సేవలు బాగున్నాయని మల్కంచెరువు వాకర్స్ గ్రూప్ సభ్యులు కొనియాడారు. బుధవారం రాయదుర్గంలో మల్కంచెరువు పార్కులో వాకర్స్ గ్రూప్ సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమై వారిని అభినందించారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు చెప్పి కానుకలను అందించారు. కార్యక్రమంలో వాకర్స్ గ్రూప్ సభ్యులు ప్రభాకర్, సతీష్‌గౌడ్, బాబ్జి, మల్లికార్జున్, రాంరెడ్డి, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, కృష్ణ, ప్రసాద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సైనిక్ స్కూల్స్ గోల్ఫ్ టోర్నమెంట్

- 4వ తేదీ వరకు నిర్వహణ
- బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్‌లో ప్రారంభం

గచ్చిబౌలి: ప్రతిష్టాత్మకమైన ఆర్డీ ఇంజనీరింగ్ ఇంటర్ సైనిక్ స్కూల్స్ అలుమ్నీ గోల్ఫ్ టోర్నమెంట్‌ను నిర్వహించేందేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. స్టాల్వర్ట్స్ గోల్ఫ్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 4వ తేదీ వరకు ఈ టోర్నమెంట్‌ను గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్‌లో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం స్టాల్వర్ట్స్ గోల్ఫ్ డైరెక్టర్ బ్రిగేడియర్ డివి సింగ్ (రిటైర్డ్) మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సైనిక్ స్కూల్స్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులతో ఈ టోర్నీని మూడు రోజులపాటు గోల్ఫ్ పోటీలు, స్నేహభావం, సంబరాల మధ్య నిర్వహించాలని నిర్ణయించామన్నారు. మూడు విభాగాలలో వ్యక్తిగత పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిష్టాత్మకమైన ఇంటర్ సైనిక్ స్కూల్ చాంపియన్‌షిప్ ట్రోఫీ అందించడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా సైనిక్ స్కూల్ పూర్వవిద్యార్థులకి ఒక బలమైన ఉత్సాహభరితమైన నెట్‌వర్క్‌ను సృష్టించడమేనని పేర్కొన్నారు.


గోల్ఫ్ టోర్నమెంట్ గురించి వివరిస్తున్న స్టాల్వర్ట్స్ గోల్ఫ్ డైరెక్టర్ బ్రిగేడియర్ డివి సింగ్ (రిటైర్డ్)

ముగిసిన 'హిందీ పక్వాడా'

రాయదుర్గం: జాతీయ భాష హిందీ పక్వాడా కార్యక్రమాలు రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ క్యాంపస్‌లో ముగిశాయి. హిందీ భాషా జ్ఞాన పోటీ పరీక్షల విజేతలకు బహుమతులను ఎఫ్‌డీడీఐ– హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ తేజ్‌లోహిత్‌రెడ్డి, నగర అధికార భాషా అమలు కమిటీ కార్యదర్శి డాక్టర్ కాసిఫ్ అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ ఫ్యాకల్టీ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో బహుమతులు అందిస్తున్న ఈడీ తేజ్‌లోహిత్‌రెడ్డి

పండగలు విశిష్టమైనవి

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: దసరా ఉత్సవాల్లో ఆయుధపూజ, బతుకమ్మ పండుగలు ఎంతో విశిష్టమైనవని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో బుధవారం ఆయుధపూజ, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనిషి దైనందిన జీవనంలో ఉపయోగించే పలు పరికరాలు, వాహనాల పట్ల గౌరవం, కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ వాటిని పూజించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అలాగే తెలంగాణ పండగ బతుకమ్మ ప్రకృతితో పెనవేసుకున్న పండుగని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన ఈ పండుగల్లో అందరూ భాగస్వాములవుతారన్నారు. అనంతరం కన్వెన్షన్ సెంటర్ వాహనాలకు కంప్యూటర్లకు పూజ చేశారు. కార్యక్రమంలో ఎస్కీ అధికారులు శ్రీధర్‌బాబు, లక్ష్మీకాంతారావు, రాజారావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్కీలో ఆయుధ పూజ

రోడ్డుపై మురుగు, బురద

మియాపూర్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ కాలనీలో రోడ్డుపై మురుగు, బురద చేరడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల ముందు నీరు ఉండడంతో బయటకు రావడానికి ఇబ్బంది కల్గుతుందని వాపోతున్నారు. మురుగునీటి కారణంగా దుర్వాసన దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. జ్వరాలు వచ్చే అవకాశముందని భయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


దీప్తిశ్రీనగర్ కాలనీలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు



కనువిందు.. నృత్యోత్సవం

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం లోక్ కళాయాత్ర జానపద నృత్యోత్సవం ఆకట్టుకుంది. తెలంగాణ కోలాటం, మధ్యప్రదేశ్ జానపద నృత్యం గుడుంబాజా, ఛత్తీస్‌గఢ్ కామరా నృత్యం, గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటీ మాస్క్ డాన్స్ ఎంతగానో అలరించాయి. అపర్ణ ధూళిపాల శిష్య బృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా జయము జయము, కులుకగా నడవరో, జయజయ దుర్గే, అలరులు కురియగా తదితర అంశాలను కళాకారులు ఆరుషి, యామిని, సురభి ప్రదర్శించారు.



టాస్కులు, కమీషన్‌ల పేరుతో సైబర్ మోసం

రూ.47 లక్షల 67 వేలు పోగొట్టుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

పటాన్‌చెరు టౌన్: టాస్కులు, కమీషన్‌ల పేరుతో వచ్చిన మెసేజ్‌కు స్పందించి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రూ.47 లక్షల 67 వేలు పోగొట్టుకున్న సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. క్రైమ్ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం...పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి సెప్టెంబర్ 15వ తేదీ టాస్కులు చేస్తే కమీషన్ ఇస్తామని గుర్తుతెలియని మహిళ నుండి మెసేజ్ వచ్చింది. దీంతో ఆ ఉద్యోగి తన వివరాలను నమోదు చేశాడు.దీంతో సైట్ నిర్వాహకులు అతనికి ఒక వాలెట్ ఐడి క్రియేట్ చేసి ఇచ్చారు. దీంతో ఉద్యోగి నగదు చెల్లించి టాస్కులు చేయడం మొదలు పెట్టాడు. పెట్టిన నగదును సైబర్ నేరగాళ్లు అతని వాలెట్‌లో చూపిస్తూ వచ్చారు.ఈ క్రమంలో బాధితుడు మొత్తం రూ.47 లక్షల 67 వేలు చెల్లించాడు. చివరిగా తాను పెట్టిన నగదుతో పాటు కమీషన్ ఇవ్వాలని అడగగా స్పందించలేదు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసి, అనంతరం పటాన్‌చెరు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


తారానగర్, నల్లగండ్ల మార్కెట్లలో ..


గుమ్మడికాయల విక్రయాలు

దసరా సందడి

దసరా పర్వదినంను పురస్కరించుకొని తారానగర్ మార్కెట్, నల్లగండ్ల, హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ మార్కెట్లు రద్దీగా మారాయి. ప్రధాన రోడ్డులో పూలు, గుమ్మడికాయల విక్రయాలు సాగుతున్నాయి. బంతిపూలు రకాన్ని బట్టి రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. గుమ్మడికాయలను కిలో రూ.40 చొప్పున విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారు.

– శేరిలింగంపల్లి